క్లుప్తంగా

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పరిపాలన



మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ పట్టణాధ్యక్షుడు తోట భోగయ్య

భీమవరం (ప్రకాశంచౌక్): ప్రజల సంక్షేమమే ధ్యేయంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని ఏపీ క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు మేడిది జాన్సన్, వైఎస్సార్ సీపీ జిల్లా మహిళా అధ్యక్షురాలు గూడూరి ఉమాబాల, పార్టీ పట్టణాధ్యక్షుడు తోట భోగయ్య అన్నారు. భీమవరం 4వ వార్డులో నిర్వహించిన 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమంలో ముందుగా పార్టీ నాయకులు ర్యాలీ నిర్వహించి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఉమాబాల, భోగయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన ప్రతి సంక్షేమ పథకం అట్టడుగు స్థాయి వరకూ అందిందన్నారు. అర్హతే ప్రామాణికంగా తీసుకుని సంక్షేమ పథకాలు అమలు చేసిన ఏకైక ముఖ్యమంత్రిగా సీఎం జగన్ ఘనత సాధించారన్నారు. అందుకే ప్రజలు సీఎంగా మళ్లీ రావాలని కోరుకుంటున్నారన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పేరిచర్ల సత్యనారాయణరాజు, గాదిరాజు రామరాజు, రేవూరి గోగురాజు, చెల్లబోయిన సూర్యప్రకాష్, అల్లూరి నాగవల్లి, కొయ్య శ్రీరామ్మూర్తి, మానేపల్లి నాగన్నబాబు, వార్డు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజారోగ్యమే లక్ష్యం



చెక్కును అందజేస్తున్న విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

సాక్షి, భీమవరం: ప్రజల ఆరోగ్య భద్రతే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పని చేస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. పట్టణానికి చెందిన పద్మనాభుని శ్రీనివాసరావుకు వైద్యం నిమిత్తం సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన రూ.10 లక్షల చెక్కును ఆయన భార్య రుక్మిణికి బుధవారం రాత్రి స్థానిక క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే శ్రీనివాస్ అందజేశారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్లు తిరుమాని ఏడుకొండలు, ఏఎస్ రాజు, వైఎస్సార్ సీపీ పట్టణాధ్యక్షుడు తోట భోగయ్య, పెనుమాల నరసింహస్వామి తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉండిలో 'వై ఏపీ నీడ్స్ జగన్'

ఉండి: ఉండి సచివాలయం 2లో గురువారం ఉదయం 10 గంటలకు వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు పీవీఆర్‌కే ఆంజనేయరాజు తెలిపారు. కార్యక్రమానికి పార్టీ శ్రేణులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, సచివాలయ కన్వీనర్‌లు, గృహసారథులు, పార్టీ అభిమానులు తప్పక హాజరుకావాలని కోరారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

భీమవరం అర్బన్: భీమవరం మండలం పెదగరువు విద్యుత్ ఉప కేంద్రం పరిధిలో గురువారం 11 కేవీ విద్యుత్ లైన్లు వార్షిక మరమ్మతుల నిమ్మిత్తం పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ట్రాన్స్‌కో ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పీర్ అహ్మద్ ఖాన్ బుధవారం తెలిపారు. చినగరువు, పెదగరువు గ్రామాలకు ఉదయం 8 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా ఉండదని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

పంచారామ క్షేత్రానికి రూ.28 వేల ఆదాయం

భీమవరం (ప్రకాశంచౌక్): భీమవరం గునుపూడిలో వేంచేసి యున్న పంచారామ క్షేత్రం శ్రీ సోమేశ్వర జనార్దన స్వామివార్ల దేవస్థానానికి కార్తీక మాసోత్సవాల్లో భాగంగా 2 రోజుల్లో భక్తులు దర్శనం టికెట్ల ద్వారా రూ.9,500లు, పూజా రుసుం ద్వారా రూ.16,530లు, లడ్డు ప్రసాదం విక్రయం ద్వారా రూ.2,265లు, విరాళాల ద్వారా రూ.125లు మొత్తం రూ.28,420లు ఆదాయం వచ్చినట్లు ఈవో డి.రామకృష్ణంరాజు తెలిపారు.

భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దు

ఆకివీడు: పిల్లల భవిష్యత్ తల్లిదండ్రులపైనే ఆధారపడి ఉందని భీమవరం డీఎస్పీ శ్రీనాథ్, ఆర్డీఓ శ్రీనివాసులు రాజు అన్నారు. మండలంలోని చినకాపవరం సంఘటనపై స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం శాంతి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత భవిష్యత్, వర్తమానాన్ని దృష్టిలో పెట్టుకుని నడుచుకోవాలన్నారు. చదువుకున్నవారైనా, చదువుకోని వ్యక్తులైనా సమాజం పట్ల అవగాహన పెంచుకోవాలన్నారు. కులాలు, మతాలు, ఆచారాలు, సాంప్రదాయాలు అనేవి మన వరకేనని ఎవరికి వారు భావించాలన్నారు. తోటివారితో స్నేహభావంతో మెలగాలన్నారు. సమావేశానికి రెండు వర్గాలకు చెందిన పెద్దలు, యువకులు హాజరయ్యారు. తహసీల్దార్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే సం'క్షేమం'

వై ఏపీ నీడ్స్ జగన్‌కు విశేష స్పందన



ఆకివీడు: శాంతి నగర్‌లో 'ఏపీకి జగనే ఎందుకు కావాలో పీవీఎల్‌కు వివరిస్తున్న మహిళలు



కాళ్ల: కాళ్లకూరులో వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు



పాలకోడేరు: వేండ్రలో వైఎస్సార్ సీపీ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న ఎంపీపీ



భీమవరం అర్బన్: రాయలంలో ప్రజలకు సంక్షేమ లబ్ధిని వివరిస్తున్న పేరిచర్ల



ఉండి: కలిసిపూడిలో పథకాల బోర్డు ఆవిష్కరిస్తున్న ఎంపీపీ, నాయకులు

ఆకివీడు: రాష్ట్రంలో సంక్షేమం క్షేమంగా కొనసాగాలంటే, అభివృద్ధి జరగాలంటే మళ్లీ సీఎంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డే రావాలని పలువురు మహిళలు ఆకాంక్షించారు. స్థానిక సచివాలయం-5లో 'ఏపీకి జగనే ఎందుకు కావాలంటే.. అనే కార్యక్రమం బుధవారం జరిగింది. సచివాలయ ఆవరణలో డిజిటల్ బోర్డును ఆవిష్కరించిన డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు స్థానిక శాంతినగర్‌లో వైఎస్సార్ సీపీ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లిన పీవీఎల్‌కు, నాయకులకు మహిళలు చెప్పే మాటలు విని విస్తుపోయారు. 'మళ్లీ జగనే సీఎం కావాలని మీరు మాకు చెప్పాల్సిన అవసరం లేదు, మేమే సీఎం జగన్‌ను మళ్లీ గెల్పించుకుంటామని చెప్పారు. మా అమ్మానాన్నలు ఇళ్ల స్థలాల కోసం పోరాటాలు చేశారు, మాకు జగన్ వచ్చిన తర్వాతే ఇళ్ల స్థలం ఇచ్చారని ఆనందంగా మహిళ చెప్పారు. ఆసరా అందుతుందని, పింఛన్ సొమ్ము, రేషన్ బియ్యం ఇంటికే వస్తున్నాయని మహిళలు సంతోషం వ్యక్తం చేశారు. శాంతినగర్‌లో 30 ఏళ్లుగా రోడ్లు లేవని, వర్షాకాలం ఈ ప్రాంతం ముంపునకు గురయ్యేదని చెబుతూ, పీవీఎల్ సార్ వచ్చిన తర్వాతే మాకు సిమెంట్ రోడ్లు, పక్కా డ్రెయిన్ కోటి రూపాయలతో వేయించారని మహిళలు చెప్పుకొచ్చారు. మేము జగన్‌కు రుణపడి ఉన్నామన్నారు. మీ నుంచి జగన్‌కు 10 మార్కులు వేయవచ్చునా అని పీవీఎల్ అడుగగా, 10 కాదు 20 మార్కులు వేయండని మహిళ భరోసాగా చెప్పడంతో నాయకుల్లో ఆనందం వెల్లివిరిసింది.' తొలుత స్థానిక రైస్‌మిల్లర్స్ భవనంలో జరిగిన సమావేశంలో పీవీఎల్ నర్సింహరాజు మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలు, వాగ్దానాలకన్నా అదనంగానే పథకాల్ని అమలుజేశారన్నారు. నవరత్నాలకు మించిన రత్నాల లాంటి పథకాల్ని ప్రజల ఇంటికి చేరవేస్తున్నారన్నారు. అమ్మఒడి, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆసరా, నాడు-నేడు, ఆరోగ్యశ్రీ, రైతు భరోసా వంటి పథకాలతో పాటు అన్ని వర్గాల పేద ప్రజల ఆర్థిక స్థితి మెరుగునకు సహాయం అందజేస్తున్నారని చెప్పారు. ఆకివీడు సచివాలయం-5 పరిధిలోనే రూ.40 కోట్ల విలువైన సంక్షేమ, అభివృద్ధి పథకాల్ని అమలజేశారన్నారు. ఇటువంటి పథకాలు, అభివృద్ధి కావాలంటే మళ్లీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలన్నారు. టీడీపీ, జనసేన కూటమితో వస్తున్న వారికి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ప్రజా కూటమిని గెలిపిస్తారో, లంచగొండి కూటమిని గెలిపిస్తారో మీరే తేల్చుకోవాలని పిలుపునిచ్చారు. సమావేశానికి నగర పంచాయతీ చైర్‌పర్సన్ జామి హైమావతి అధ్యక్షత వహించగా, ఏఎంసీ అధ్యక్షురాలు ఎస్కే రసూల్ బీబీ, మెప్మా అధ్యక్షురాలు మోరా జ్యోతి, వైస్ చైర్మన్లు పుప్పాల పండు, వంగా జ్యోత్స్న, విప్ పడాల శ్రీనివాసరెడ్డి, వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు గుండా సుందరరామనాయుడు, జేసీఎస్ కన్వీనర్ శిరపు శ్రీనివాస్, కౌన్సిలర్లు గేదల అప్పారావు, దొడ్డి జగదీష్, కో ఆప్షన్ సభ్యులు గుండుగొలను సావిత్రి, ఎండీ జక్కీ, ఐటీ వింగ్ జిల్లా సభ్యుడు పడాల కిషోర్‌రెడ్డి, ఇన్‌చార్జులు ఆలీ, అందే రాజబాబు, తిప్పా దుర్గాభవాని, ఎండీ సిద్దిక్, బొక్కా శ్రీను, ఊడిగ శ్రీనివాస్, ఎండీ మాబూ, జోగి నాగరాజు, గంట్లా శివ, కురెళ్ల పోలు, కమిషనర్ జి.కృష్ణమోహన్, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

ఎవరి పాలనలో మేలు జరిగిందో తెలుసుకోవాలి

కాళ్ల: గత టీడీపీ పాలనలో మేలు జరిగిందో లేక సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో మేలు జరిగిందో ప్రజలు గ్రహించాలని జెడ్పీటీసీ పచ్చిగోళ్ల సోమేశ్వరరావు, ఎంపీపీ పెనుమత్స విశ్వనాథరాజు హితవు పలికారు. కాళ్లకూరులో 'ఏపీకి జగనే ఎందుకు కావాలంటే.. కార్యక్రమంలో భాగంగా గ్రామంలో నాలుగున్నరేళ్లలో జరిగిన అభివృద్ధి, సంక్షేమంపై ఏర్పాటు చేసిన బోర్డును వారు ప్రారంభించారు. అనంతరం వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించారు. ప్రతి ఇంటికి వెళ్లి రాష్ట్రానికి జగనే ఎందుకు అవసరం అనే విషయాన్ని వివరించారు. గ్రామంలో జరిగిన అభివృద్ధిని తెలియజేశారు. తర్వాత ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పరిపాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అండగా నిలవాలని కోరారు. ఉండి నియోజకవర్గంలో నిరంతరం ప్రజల మధ్యే ఉంటూ పనిచేస్తున్న పీవీఎల్ నర్సింహరాజును గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీదేవి, మండల కన్వీనర్ గణేశ్న రాంబాబు ఉప సర్పంచ్ నడుంపల్లి ప్రదీప్ రాజు, ఆకివీడు ఏఎంసీ వైస్ చైర్మన్ గంటా ఆనంద్‌రావు, వేగేశ్న విజయరామరాజు, దేవాలయ చైర్మన్ దండు వెంకటకృష్ణంరాజు, వీరమల్లు గంగయ్య, అడ్డాల నాగరాజు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

సంక్షేమం సాగాలంటే మళ్లీ జగనే రావాలి

ఉండి: రాష్ట్ర ప్రజలకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్లీ జగనే ముఖ్యమంత్రి కావాలని ఎంపీపీ ఇందుకూరి శ్రీహరినారాయణరాజు, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు పీవీఆర్‌కే ఆంజనేయరాజు అన్నారు. ఉండి మండలం కలిసిపూడిలో గ్రామ సర్పంచ్ కేశబోయిన జానకీశ్రీనివాస్, పార్టీ గ్రామ అధ్యక్షుడు కానుబోయిన ఆధ్వర్యాన 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామానికి చేకూరిన రూ.10.40 కోట్ల సంక్షేమ పథకాల లబ్ధిని తెలిపే బోర్డును, పార్టీ పతాకాన్ని గ్రామ సచివాలయం వద్ద ఆవిష్కరించారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలనపై ప్రజాభిప్రాయాన్ని తెలుసుకున్నారు. ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి అధికారంలోకి వస్తే రాష్ట్రంలో అద్భుతాలు జరుగుతాయని అన్నారు. కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్‌లు కానుబోయిన సత్యనారాయణ, బాతు రత్నకుమారి, మంగం రవికుమార్, ఏఎంసీ డైరెక్టర్ కానుబోయిన నాగమణి, జామ శ్రీనివాస్, తానుకొండ మోహన్‌రావు, బొచ్చా అప్పారావు, బి.రామకృష్ణ, దానం విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా

భీమవరం అర్బన్: అన్ని వర్గాల ప్రజలను దృష్టిలో పెట్టుకుని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు రూపొందించి అమలు చేయడంతో ప్రతి కుటుంబం రూ. 50 వేలు నుంచి 10 లక్షలు వరకు లబ్ధి పొందారని, దీంతో ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పిస్తున్నారని ఎంపీపీ పేరిచర్ల విజయ నరసింహరాజు అన్నారు. భీమవరం మండలం రాయలం గ్రామంలో ఏఎంసీ మాజీ చైర్మన్ తిరుమాని ఏడుకొండలు ఆధ్వర్యాన 'ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే.. కార్యక్రమం నిర్వహించారు. సచివాలయ పరిధిలో ఇప్పటి వరకు వివిధ రకాల సంక్షేమ పథకాలు ద్వారా సుమారు రూ.19 కోట్లు లబ్ధి చేకూరిందని వివరించారు. ఏఎంసీ మాజీ చైర్మన్ తిరుమాని ఏడుకొండలు, ఉభయ గోదావరి జిల్లాల సేవా దళ్ కన్వీనర్ చినిమిల్లి వెంకట్రాయుడు మాట్లాడారు. కార్యక్రమంలో మండల జేసీఎస్ కన్వీనర్ కోమటి రాంబాబు, చెల్లబోయిన బుజ్జి, పంచదార శ్రీను, చినిమిల్లి నాగన్న, నరసన్న, కండుబోయిన వాసు, గెద్దాడ వెంకటరత్నం, అడబాల అర్జునరావు, పాలా సాయి, పస్తుల రాము, కొట్టి కటుంబరావు, నామన మహేష్, తిరుమాని ధనంజయరాజు, కోళ్ల బాలకృష్ణ, చిల్లే వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ, అభివృద్ధి జగన్ వల్లే సాధ్యం

పాలకోడేరు: దేశ చరిత్రలో ఇప్పటి వరకు ఏ ప్రభుత్వం చేయని అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కిందని ఎంపీపీ భూపతిరాజు సత్యనారాయణ రాజు (చంటి రాజు) అన్నారు. వేండ్ర గ్రామంలో 'ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే.. కార్యక్రమాన్ని ఎంపీపీ ఆధ్వర్యాన నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సంక్షేమ బోర్డును ఆవిష్కరించి, వైసీపీ జెండాను ఎగరవేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభకు గ్రామ సర్పంచ్ కడలి నాగేశ్వరి అధ్యక్షత వహించగా, ఎంపీపీ చంటిరాజు మాట్లాడుతూ ప్రతి ఇంటికి సంక్షేమాన్ని అందించిన ఘనత వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. అందించిన లబ్ధిని ప్రజలకు వివరించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఆ విధంగా గడప గడపకు వెళ్లి అందుకున్న సంక్షేమాన్ని ప్రజలకు తెలియచెప్పి రాబోయే రోజుల్లో పార్టీకి అండగా ఉండాలని కోరాలన్నారు. కార్యక్రమంలో పాలా జ్యోతి భూపతిరాజు వంశీకృష్ణంరాజు, బొల్లా శ్రీనివాస్, భూపతి రాజు సత్తిబాబు, కేసు బోయిన వెంకటేశ్వరరావు, ఎస్.వేణు, వేగి రమణ, గూడూరి కిరణ్, పాల శ్రీను, వి.వెంకటేశ్వర్లు, బండి సత్యనారాయణ, బుడితి నాగరాజు, కుక్కల సాయి కృష్ణ, వైస్ ఎంపీపీలు, సోడ దాసి నరేష్, ఆదాడ లక్ష్మీ తులసి, ఎంపీటీసీలు కాటూరి శాంతకుమారి, ఆరేపల్లి పెద్ద వెంకటస్వామి, సర్పంచులు జంగం సూరిబాబు, చింతపల్లి వెంకటనారాయణ, కొత్తపల్లి కాశీ విశ్వనాథరాజు, చెల్లబోయిన పాపారావు, దెందుకూరి వెంకటరాజు, పాలా రాధాకృష్ణ, బొక్కా రాంబాబు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమం కోసం జగనే కావాలి



వీరవాసరం: తోకలపూడిలో మాట్లాడుతున్న ఏఎంసీ చైర్మన్ బాల దుర్గా నాగమల్లేశ్వరరావు

వీరవాసరం: బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం కృషి చేసిన వ్యక్తి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మాత్రమేనని ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాల దుర్గా నాగమల్లేశ్వరరావు తెలిపారు. తోకలపూడిలో జరిగిన 'ఏపీకి జగనే ఎందుకు కావాలంటే.. కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. పేదల తరపున పెత్తందార్లతో యుద్ధం చేస్తున్నందుకు, జగనన్న వచ్చాక ప్రతి పేదవాడు తలెత్తుకుని బతుకుతున్నందుకు.. దేశంలో ఎక్కడాలేని సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నందుకు.. ఈ నాలుగున్నరేళ్లలో జగనన్న పాలనలో జరిగిన మంచిని ప్రజలకు చెప్పేందుకు.. 2019లో ఇచ్చిన హామీలను 99 శాతం నెరవేర్చిన విషయాన్ని మేనిఫెస్టో చూపిస్తూ వివరించి, మళ్లీ జగనన్నని సీఎంగా చేసుకోవాలని చెప్పే అద్భుతమైన కార్యక్రమమే 'వై ఏపీ నీడ్స్ జగన్' అని వివరించారు. తోకలపూడి సచివాలయం పరిధిలో సుమారు రూ.20 కోట్ల మేర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసినట్లు తెలిపారు. అనంతరం సచివాలయం వద్ద వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ వీరవల్లి శ్రీనివాస్, జేసీఎస్ కన్వీనర్ మానుకొండ ప్రదీప్ కుమార్, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కడలి ధర్మారావు, గొలగాని సత్యనారాయణ, గూడూరి ఓంకార్, వన్నెంరెడ్డి సుబ్రహ్మణ్యం, కె.జ్యోతి, కోడే అప్పారావు, ముద్రగళ్ల ఏసురాజు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

భవిత కేంద్రం విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ



ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న కలెక్టర్ ప్రశాంతి

సాక్షి, భీమవరం: రాష్ట్రంలో ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు సమగ్ర శిక్ష ద్వారా అనేక సౌకర్యాలు కల్పిస్తున్నారని, వాటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పి.ప్రశాంతి అన్నారు. బుధవారం పట్టణంలోని గాలి రామయ్య మున్సిపల్ పాఠశాలలోని భవిత కేంద్రంలో ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ట్యాబ్‌లు పంపిణీ చేసిన సందర్భంగా ఆమె మాట్లాడారు. ట్యాబ్ వినియోగంపై భవిత కేంద్రాల ఐఈఆర్‌టీలు, విద్యార్థులకు శిక్షణ ఇవ్వాలన్నారు. జిల్లా సమగ్ర శిక్ష అదనపు సమన్వయకర్త పి.శ్యామ్‌సుందర్ మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు మెడికల్ క్యాంపులు నిర్వహిస్తున్నామని, అవసరమైన పరికరాలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా రూ.26 లక్షల విలువైన 86 ట్యాబ్‌లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి ఆర్.వెంకటరమణ, సమగ్రశిక్ష ఐఈ కో ఆర్డినేటర్ సీహెచ్ఎస్వీ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

రూపాంతర దేవాలయం ప్రారంభం



దేవాలయాన్ని ప్రారంభిస్తున్న శాసన మండలి చైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు

భీమవరం (ప్రకాశంచౌక్): రూపాంతర దేవాలయం రాష్ట్రానికే తలమానికమని శాసన మండలి చైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు అన్నారు. బుధవారం భీమవరంలో నూతనంగా నిర్మించిన రూపాంతర లూథరన్ దేవాలయాన్ని మోస్ట్ రెవరెండ్ డాక్టర్ కేఎఫ్ పరదేశి బాబుతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా బిషప్ పరదేశి బాబు మాట్లాడుతూ ఏఈఎల్‌సీకి రూపాంతర దేవాలయం ఒక కిరీటం అన్నారు. ఈ సందర్భంగా పీసీసీ కన్స్ట్రక్షన్స్ చైర్మన్ రేమల్లి కమల్ రాజు మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా ఆలయ నిర్మాణానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. భక్తి గీతాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. అనంతరం జరిగిన ప్రేమ విందులో వేలాది మంది పాల్గొన్నారు. బిషప్ జిల్లా సినాడ్ రెవరెండ్ బి.ఆనంద్ కుమార్, ప్రభుత్వ విప్, భీమవరం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్, మాజీ మంత్రి పితాని సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు, వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు తోట భోగయ్య, జెడ్పీటీసీ కాండ్రేగుల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

రక్షణ భేరికి తరలిన కార్మికులు

ఆకివీడు: విజయవాడలో జరిగిన భారీ బహిరంగ సభకు సీపీఎంకు చెందిన కార్మికులు బుధవారం బయలుదేరి వెళ్లారు. కార్మికులు ఎక్కిన బస్సులకు ఎర్రజెండాను పట్టణ సీఐటీయూ కార్యదర్శి కె.తవిటి నాయుడు ఊపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పేందుకు ప్రజలు సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు. విభజన హామీలు అమలు జేయలేదని, ఉక్కు ఫ్యాక్టరీ నిర్వీర్యం చేస్తున్నారని, కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలతో నడుపుతున్న ప్రభుత్వాన్నికి బుద్ధి చెప్పాలన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు డోకల రవితేజ, సందక సూరిబాబు, బి.రాంబాబు, అప్పలనాయుడు, పలువురు మహిళా కార్మికులు పాల్గొన్నారు.

మంచి పుస్తకాలు జీవితాన్ని మారుస్తాయి

డీఈవో వెంకటరమణ



భీమవరంలో పుస్తక ప్రదర్శనను ప్రారంభిస్తున్న డీఈవో వెంకటరమణ

సాక్షి, భీమవరం: మంచి పుస్తకాలు జీవితాన్ని మారుస్తాయని, పుస్తక పఠనం ఎంతో విజ్ఞానాన్ని అందిస్తుందని జిల్లా విద్యాశాఖాధికారి ఆర్.వెంకటరమణ అన్నారు. 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా బుధవారం భీమవరం వైఎస్సార్ శాఖా గ్రంథాలయంలో చదువరుల సంఘం ఆధ్వర్యాన ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనను ఆయన ప్రారంభించి మాట్లాడారు. అనంతరం సాహిత్యవేత్త చెరుకువాడ వెంకట్రామయ్యను సత్కరించి విద్యార్థులకు వక్తృత్వ పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో గ్రంథాలయాధికారి ఎస్.వెంకటేశ్వరరావు, గ్రంథాలయ చదువరుల సంఘం అధ్యక్షుడు అరసవల్లి సుబ్రమణ్యం, కలిగొట్ల గోపాలశర్మ, దాయన చంద్రాజీ, రామ నాగేశ్వరరావు, అడ్డగర్ల ప్రభాకర్ గాంధీ, నాచు శ్రీవల్లి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

వ్యాసరచన పోటీలు

స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు గ్రంథాలయాల ప్రాముఖ్యతపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. కళాశాల డైరెక్టర్ ఎం.శ్రీనివాస్, ప్రిన్సిపాల్ ఎ.అనురాధ, వైస్ ప్రిన్సిపాల్ మావుళ్ళు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ బ్రహ్మం, ఏఓ బోనం సురేష్, గ్రంథాలయాధికారి ఎస్.రత్తయ్య పర్యవేక్షించారు.


విజ్ఞాన గని పుస్తక భాండాగారం

ఆకివీడు: విజ్ఞాన గనిగా పుస్తక భాండాగారాలు ఉన్నాయని దుంపగడప వీవీ గిరి ప్రభుత్వ డిగ్రీ ప్రిన్సిపాల్ కె.సుజాత అన్నారు. గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు వక్తృత్వ, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పోటీలను సీఐ సత్యనారాయణ ప్రారంభించారు.

పుస్తకాలు జీవిత నేస్తాలు

ఉండి: పుస్తకాలు మన జీవిత నేస్తాలు అని యండగండి పంచాయతీ కార్యదర్శి కె.పవన్‌కుమార్, కోఆపరేటివ్ బ్యాంక్ కార్యదర్శి సీహెచ్ రవికుమార్ అన్నారు. స్థానిక గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనను వారు ప్రారంభించారు. గ్రంథాలయ అధికారి ఎన్‌సీహెచ్ రామకృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు. ఉండి గ్రంథాలయంలో అధికారి జీవీ కృష్ణమూర్తి ఆధ్వర్యాన ఏర్పాటు చేసిన పుసక్త ప్రదర్శనను రిటైర్డ్ టీచర్ పి.శ్యామలరావు ప్రారంభించారు.

ఎంఆర్ఎఫ్ మజిల్ జోన్ షోరూం ప్రారంభం



షోరూంను ప్రారంభిస్తున్న దృశ్యం

కాళ్ల: ఏపీలో రెండో ఎంఆర్ఎఫ్ మజిల్ జోన్ షోరూంను భీమవరంలో ప్రారంభించినట్లు సంస్థ వైస్ ప్రెసిడెంట్ రజిత్ కె నంగియా తెలిపారు. కాళ్ల మండలం పెద అమిరం గ్రామ పరిధిలో బుధవారం షోరూంను ప్రారంభించిన ఆయన అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడారు. భీమవరంలో ఏర్పాటు చేసిన మజిల్ జోన్‌లో ఉన్న ప్రత్యేకతలను వివరించారు. ఎంఆర్ఎఫ్ గత 36 ఏళ్లుగా భారత దేశంలో అత్యంత ప్రతిష్టాత్మక సంస్థగా ఉందన్నారు. ద్విచక్ర వాహనాల నుంచి విమానాల టైర్ల వరకు తమ సంస్థ వినియోగదారులకు మంచి సర్వీసును అందిస్తోందన్నారు. ప్రపంచంలో జర్మన్, స్వీడన్ దేశాలలో తయారు చేసిన అత్యాధునికమైన మెషినరీలతో వినియోగదారులకు సేవలందిస్తున్నట్లు చెప్పారు. గత 16 ఏళ్లగా తమ సంస్థతో వ్యాపార రంగంలో అనుబంధం ఉన్న భీమవరంలోని విజయలక్ష్మి టైర్స్ యాజమాన్యంపై నమ్మకంతో ఏపీలో రెండో మజిల్ జోన్‌గా ఇక్కడ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. షోరూం యాజమాన్యం గంగాధర్‌రావు, వంశీ, శ్వేతా పద్మినిలను అభినందించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎం జాకీబ్, ఆర్ఎస్ఎం రేణు వర్గీస్, డీవీఎం ఈశ్వర్ పి, డీఎం విష్ణు సాయి సాన తదితరులు పాల్గొన్నారు.

IndusInd Bank - CFD
COMMERCIAL VEHICLES FOR SALE
BAJAJ RE MAXIMA DIESEL X WIDE 2019 MODEL AP39 TF 5733
Cell : 99594 43428
7-1/1-2, 2nd Floor, Opp. Union Bank, JP Road, Chinnamiram, BHIMAVARAM.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
భీమవరం డివిజన్
90102 23729
Office mail : tpgadvt@gmail.com